# తెలుగు శతక మంజరి



తొలి తెలుగు ప్రభువు
మాంధాత చక్రవర్తి 1వ శతాబ్ది

సంపాదకుడు
డాక్టరు వెలగా వెంకటప్పయ్య

బాలలలో, యువతలో ధారణాశక్తి, భాషా పటిమ, నైతిక విలువలు పెంచే మూడు వేల పద్య కుసుమాలు.

పాత బంగారం 1

# తెలుగు శతక మంజరి

(సుమారు నూరు తెలుగు శతకాల సర్వస్వం)

సంపాదకుడు

**డాక్టరు వెలగా వెంకటప్పయ్య** పిహెచ్.డి

ప్రచురణ

**నవరత్న బుక్ హౌస్**

అరండల్ పేట, విజయవాడ 520 002

**తెలుగు శతక మంజరి**

సంపాదకుడు
**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య** పిహెచ్.డి.

ముఖచిత్రం
**వాసు**

© **నవరత్న బుక్ హౌస్**

టైప్ సెట్టింగ్
**కీర్తి గ్రాఫిక్స్,** తెనాలి.

RS.400/-

ముద్రణ
**శ్రీచైతన్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
విజయవాడ -2.

# విషయసూచిక

## మొదటి భాగం : పూర్తి శతకాలు


| | | |
|---|---|---|
| 1 | వేమన శతకము | 13 |
| 2 | సుమతీ శతకము | 23 |
| 3 | నరసింహ శతకము | 39 |
| 4 | దాశరథీ శతకము | 49 |
| 5 | ఆంధ్రనాయక శతకము | 59 |
| 6 | ఒంటిమిట్ట రఘువీర శతకము | 69 |
| 7 | కవి చౌడప్ప శతకము | 87 |
| 8 | కాళహస్తీశ్వర శతకము | 103 |
| 9 | కుక్కుటేశ్వర శతకము | 113 |
| 10 | భాస్కర శతకము | 123 |
| 11 | నారాయణ శతకము | 133 |
| 12 | భక్త చింతామణి శతకము | 143 |
| 13 | భక్త మందార శతకము | 161 |
| 14 | భజగోవింద శతకము | 178 |
| 15 | భద్రగిరి శతకము | 187 |

| | | |
|---|---|---|
| 16 | కోలంక శ్రీ మదనగోపాల శతకము | 214 |
| 17 | గువ్వల చెన్న శతకము | 236 |
| 18 | జ్ఞానప్రసూనాంబికాశ శతకము | 255 |
| 19 | మహిజా మనోహర శతకము | 272 |
| 20 | మానస బోధ శతకము | 289 |
| 21 | మారుతీ శతకము | 306 |
| 22 | రామలింగేశ్వర శతకము | 323 |
| 23 | వృషాధిప శతకము | 333 |
| 24 | వెంకటేశ శతకము | 343 |
| 25 | వేణుగోపాల శతకము | 368 |
| 26 | శ్రీభర్గ శతకము | 393 |
| 27 | సర్వేశ్వర శతకము | 410 |


**రెండవ భాగం : శతక భాగాలు**


| | | |
|---|---|---|
| 28 | అంగవర్ణన శతకము | 420 |
| 29 | అంత్యాక్షరీ శతకము | 421 |
| 30 | ఉద్దండరాయ శతకము | 422 |
| 31 | ఏలికకొక లేఖ శతకము | 423 |
| 32 | కామేశ్వరీ శతకము | 424 |
| 33 | కాళహస్త శతకము | 425 |

| | | |
|---|---|---|
| 34 | కాళహస్తి లింగ శతకము | 426 |
| 35 | కీరవాణి శతకము | 427 |
| 36 | కృష్ణ శతకము | 428 |
| 37 | గొట్టుముక్కల రాజగోపాల శతకము | 429 |
| 38 | చిత్తబోధ శతకము | 430 |
| 39 | చెరుకూరి విరజల్లులు శతకము | 431 |
| 40 | జానకీధవ శతకము | 432 |
| 41 | దేవకీనందన శతకము | 433 |
| 42 | దమ్మపద శతకము | 434 |
| 43 | నీతి (భర్తృహరి) శతకము | 435 |
| | 1 మూర్ఖ పద్ధతి | 435 |
| | 2 విద్వత్పద్ధతి | 436 |
| | 3 మౌన శౌర్య పద్ధతి | 438 |
| | 4 అర్థ పద్ధతి | 439 |
| | 5 మర్జన పద్ధతి | 441 |
| | 6 సుజన పద్ధతి | 443 |
| | 7 పరోపకార పద్ధతి | 445 |
| | 8 ధైర్య పద్ధతి | 446 |
| | 9 దైవ పద్ధతి | 448 |
| | 10 కర్మ పద్ధతి | 449 |

| | | |
|---|---|---|
| 44 | మల్లభూపాలీయ శతకము | 452 |
| 45 | నృకేసరి శతకము | 467 |
| 46 | పర్వతేసు ప్రభు శతకము | 468 |
| 47 | పార్థసారధి శతకము | 469 |
| 48 | ప్రభు శతకము | 470 |
| 49 | ప్రసన్న రాఘవ శతకము | 471 |
| 50 | భారతీ నారసింహ శతకము | 472 |
| 51 | మహిష శతకము | 473 |
| 52 | మహిషాసురమర్ధని శతకము | 474 |
| 53 | మాతృ శతకము | 475 |
| 54 | మాధవ శతకము | 476 |
| 55 | మాధవస్వామి శతకము | 477 |
| 56 | ముకుంద శతకము | 478 |
| 57 | యాదగిరీంద్ర శతకము | 479 |
| 58 | రంగశాయి శతకము | 480 |
| 59 | రఘుతిలక శతకము | 481 |
| 60 | రమాధీశ్వర శతకము | 482 |

| | | |
|---|---|---|
| 61 | రాజగోపాల శతకము | 483 |
| 62 | రుక్మిణీపతి శతకము | 484 |
| 63 | రేపాల రాజలింగ శతకము | 485 |
| 64 | లక్ష్మీ శతకము | 486 |
| 65 | వారధీ శతకము | 487 |
| 66 | వీర నారాయణ శతకము | 488 |
| 67 | శంకర శతకము | 489 |
| 68 | శంభులింగ శతకము | 490 |
| 69 | శతక సప్తక శతకము | 491 |
| 70 | శివ శతకము | 492 |
| 71 | శివ ముకుంద శతకము | 493 |
| 72 | శివస్తుతి శతకము | 494 |
| 73 | శ్రీకాళహస్తి శతకము | 495 |
| 74 | శ్రీకాళహస్తేశ్వర ముక్తేశ్వర శతకము | 496 |
| 75 | శ్రీకృష్ణ శతకము | 497 |
| 76 | శ్రీ జగదాంబ శతకము | 498 |
| 77 | శ్రీ త్రిపురసుందరీ శతకము | 499 |
| 78 | శ్రీ నరసింహ శతకము | 500 |

| | | |
|---|---|---|
| 79 | శ్రీ భద్రాద్రిరామ శతకము | 501 |
| 80 | శ్రీ రామాంజనేయ శతకము | 503 |
| 81 | శ్రీ ముకుంద రాఘవ శతకము | 504 |
| 82 | శ్రీ మృత్యుంజయ శతకము | 505 |
| 83 | శ్రీ కురంగేశ శతకము | 506 |
| 84 | శ్రీ రమణీ మనోహర శతకము | 507 |
| 85 | శ్రీ రాజశేఖర శతకము | 508 |
| 86 | శ్రీ రామచంద్ర ప్రభు శతకము | 509 |
| 87 | శ్రీ రామ జనన పంచక శతకము | 510 |
| 88 | శ్రీ రామతారక శతకము | 511 |
| 89 | సెల్‌ఫోన్ శతకము | 512 |

# ముందు మాట

తెలుగు సాహిత్య చరిత్రలో శతక శాఖకు గణనీయమైన స్థానం ఉంది. శతకం పండితులను, పామరులను, పిల్లలను, గృహస్థులను, మహిళలను అందరినీ రంజింపగల సాహితీ ప్రక్రియ. తెలుగు సాహిత్యంలో శతకాలు 12వ శతాబ్దం నుంచీ లభిస్తూనే ఉన్నాయి. ఈ శతాబ్దంలో రచించిన పండితారాధ్యుల వారి వృషాధిప శతకమే తొలి శతకం. ఈ 800 సంవత్సరాల కాలంలో సుమారు ఆరు వేలకు పైగా శతకాల రచన జరిగినట్లు తెలుస్తుంది. అందు నాలుగు వేలకు పైగా ముద్రితాలు. శతకం అంటే నూరు ఒక శతకంలో నూరు పద్యాలే ఉండాలన్న నియమం ఎచటా లేదు. కనుక నేడు లభించే శతకాలలో అధిక శాతం నూరు, నూట ఎనిమిది పద్యాలు ఉన్నాయి. మిగతావాటిలో ఒక స్థిర సంఖ్య లేదు. కొన్ని శతకాలలో 200, 300, 700, 1000 పద్యాలున్న దాఖలా లేకపోలేదు. శతకాలలో ప్రధానంగా –

1 మకుట నియమం తప్పనిసరిగా ఉంటుంది.

2 పద్యాలు ఆటవెలది, తేటగీతి, కందం, సీసం ఛందస్సులలో ఎక్కువగా ఉంటాయి.

3 ఏ పద్యానికి ఆ పద్యం ప్రత్యేకంగా ఉంటుంది. కనుక రస నియమం పాటించటం పెద్దగా వీలు లేదు.

4 శతకాలలో భాష అత్యంత సరళంగా ఉంటుంది. అయితే దాశరథీ శతకం తదితరాలలో భాష కఠినంగా ఉండటం విశేషం.

5 ప్రతి శతకంలో ఒక సందేశం, సమాజ శ్రేయస్సు బహిర్గతంగా గానీ, నర్మగర్భంగా గానీ ఉంటాయి.

సుప్రసిద్ధ కవి పండితులు స్వామి శంకరస్వామి (తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి (1892–1977) సంపాదకత్వాన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తరఫున

1968లో వెలువడిన శతక సంపుటం రెండవ భాగంలో శతకాల నియమాల గురించి ఇలా వివరించారు.

"శతకములకు కొన్ని నియమము లున్నట్లు గోచరించును. శతకము శ్రీకారముతో ప్రారంభమగును. ఇది ఆంధ్ర సంప్రదాయము గీర్వాణ వాణిలో స్తోత్రములు కాని, శతకములు కాని, మహాకావ్యములు గాని, శ్రీకారముతో ప్రారంభము కానక్కరలేదు. శతకము ఒకే వృత్తములో సామాన్యముగా నుండును. మకుటమును బట్టి ఉత్పలమాల గాని, చంపకమాల గాని పర్యాయముగా కవి వాడుచుండును. ఇట్లే మకుట విశేషముచే శార్దూల మత్తేభములు ఒక శతకములోనే వాడుచుండుట కలదు. సీసపద్య శతకమున ఎత్తుగీతి తేటగీతిగనో, ఆటవెలది గనో యుండును. ఇంకొకటి మకుటముః సాధారణముగా మకుటము పద్యాంతమున నుండుట పరిపాటి. ఒక్కొక్కప్పుడు అర్థపాదము కాని, సంపూర్ణ పాదముకాని మకుటము కావచ్చును. కొన్ని యెడల పూర్వపాదములోని అంత్యాక్షరము తరువాత మకుట చరణములోనికి అనుప్రవిష్టము కావచ్చును. సంబోధన దైవ పరముగనో, గురు పరముగనో, ప్రభు పరముగనో, మిత్ర పరముగనో ఉండుట ఆచారము".

ఒక్కొక్కప్పుడు తన్ను దాను సంబోధించుకొనుట కూడ కలదు. "విశ్వదాభిరామ, వినురవేమ" అని వేమన శతకములో మకుటము. ఇందలి వేమన కవికి అన్నయు, ప్రభువు అగు వేమన యని ఒకానొకరు పలికినారు. కాని సమస్తము త్యజించి అవధూత స్థితిలోనున్న వేమన అన్నగారిని సంబోధించుచు పద్యములు చెప్పెననుట సుసంగతము కాదు. అతడు జ్ఞాని కావున తనలోని వేమనను సంబోధించినట్లు భావించుట సముచితము.

## శతకాల వర్గీకరణ

తెలుగు శతకాలను పలు రీతుల వర్గీకరింపవచ్చును.

1 నీతి శతకాలు

2 భక్తి లేక స్తుతి శతకాలు

3 శృంగార శతకాలు

4 వేదాంత శతకాలు

5 హాస్య శతకాలు

6 వ్యాజస్తుతి శతకాలు

7 చారిత్రక శతకాలు

8 చాటు శతకాలు

9 సామాన్య విషయ శతకాలు

తెలుగులో వెలువడిన శతకాలలో భక్తి శతకాల సంఖ్య అపారం. కనుక వావిళ్ళ సంస్థ భక్తి శతకాలను మూడు సంపుటాలలో 1926లో ప్రచురించి మార్గం చూపింది. తదుపరి పలు శతకాల ప్రచురణ జరిగింది.

ప్రస్తుత గ్రంథంలో పైన ఉదహరించిన తొమ్మిది విభాగాలలోని శతకాలు, స్వల్ప భేదం గల మరికొన్ని ఉన్నాయి. ఈ గ్రంథం తొలి భాగంలో పూర్తి శతకాలు, రెండవ భాగంలో శతకాల భాగాలు ఉన్నాయి. ఈ గ్రంథం ప్రధానంగా యువత కోసం సిద్ధం చేసింది. కనుక అశ్లీలమైన భావం తెలిపే పద్యాలను చేర్చలేదు. కులాలను ప్రేరేపించే పద్యాలను వీలైనంత వరకు వదిలేశాం. ఈ శతక కవులందరికీ, ప్రచురణ కర్తలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

ఈ శతకాలు యువతలో సాహిత్యాభిరుచినీ, సమాజ శ్రేయస్సునూ, జన హితాన్ని పెంచగలవనీ నా ఆకాంక్ష.

– వెలగా వెంకటప్పయ్య
సంపాదకుడు

# వేమన శతకము

- వేమన

ఆ. నిక్కమైన మంచినీల మొక్కటిచాలుఁ
దళుకు బెళుకు ఱాళ్లు తట్టెడేల
చాటునద్య మిలను జాలదా యొక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ॥ 1

ఆ. గంగగోవుపాలు గంటెడైనను జాలుఁ
గడవెడైన నేల ఖరముపాలు
భ క్తిగలుగు కూడు పట్టెడే చాలు
విశ్వదాభిరామ వినుర వేమ॥ 2

ఆ. చి త్తశుద్ధిగలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియుఁ గొదవకాదు
వి త్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినుర వేమ॥ 3

ఆ. ఆత్మశుద్ధి లేని యాచార మది యేల
భాండశుద్ధిలేని పాక మేల
చి త్తశుద్ధిలేని శివపూజ లేలరా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 4

ఆ. మిరెపగింజచూడ మీఁద నల్లగనుండుఁ
గొఱికిచూడ లోనఁ జుఱుకుమనును
సజ్జనులగువారి సార మిట్లుండునా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 5

ఆ. మృగమదంబుచూడ మీఁద నల్లగనుండుఁ
బరిఢవిల్లు దాని పరిమళంబు
గురువులైనవారి గుణము లీలాగురా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 6

ఆ. అల్పుఁ డెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కుఁ జల్లగాను
గంచు పలికినట్లు కనకంబు పల్కునా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 7

ఆ. నిండు నతులుపాఱు నిలిచి గంభీరమై
వెఱ్ఱివాఁగు పాఱు వేగఁబొర్లి
అల్పుఁడాడు రీతి నధికుండు నాడునా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 8

ఆ. గంగ పాఱు నెపుడు కదలని గతితోడ
ముఱికివాఁగు పాఱు మ్రోఁతతోడఁ
బెద్దపిన్నతనము పేరిమి యీలాగు
విశ్వదాభిరామ వినుర వేమ॥ 9

ఆ నేరనన్నవాఁడు నెఱజాణ మహిలోన
నేర్తునన్నవాఁడు నిందచెందు
ఊరకున్న వాఁడె యుత్తమ యోగిరా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 10

ఆ. మేడిపండు చూడ మేలిమై యుండును
బొట్ట విచ్చి చూడఁ బురుగు లుండుఁ
బిఱికివానిమదిని బింక మీలాగురా
విశ్వదాభిరామ వినుర వేమ॥ 11

ఆ. పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులముకన్న మిగుల గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ వినుర వేమ॥ 12

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Sataka+Manjari**

* * *